క్లుప్తంగా

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం



బీబీపేట: మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో విద్యుత్‌శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. లూజ్ పోల్స్ ఉన్న చోట సరిచేయడంతో పాటు వైర్ల కింద ఉన్నటువంటి చెట్ల కొమ్మలను తొలగించారు. అంతేకాకుండా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఉన్నటువంటి చిన్న చిన్న మరమ్మతులను సరిచేశారు. రైతులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు పొలం బాట కార్యక్ర మం నిర్వహిస్తుందని ఏఈ దివ్యగాయత్రి అన్నారు. సబ్ ఇంజినీర్ నాగరాజు, లైన్ ఇన్‌స్పెక్టర్ సంపత్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

రామారెడ్డి : నూతన చట్టాలపై విద్యార్థులు ప్రజలు అవగాహన పెంచుకోవాలని స.హ. చట్టం రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం పేర్కొన్నారు. శుక్రవారం రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయి గ్రామ గురుకులంలో స.హ.చట్టంపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్త చట్టాలు వచ్చినందున ప్రతిఒక్కరికి వాటిపై అవగాహన ఉండాలన్నారు. జిల్లా కార్యదర్శి రతన్ జోనల్ అధ్యక్షులు సిర్థపల్లి ప్రదీప్‌కుమార్, జిల్లా న్యాయవాది శ్రీనివాస్ తదితరులున్నారు.

పాఠశాలలో పాము కలకలం



భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాగు పాము కనిపించింది. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జీపీ ఈవో లక్ష్మి పాములు పట్టే మరాఠిబాబును పిలిపించి పామును అటవీప్రాంతంలో వదిలి వేయించారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : ఇంటర్‌లోనే విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుతూ ముందుకెళ్లాలని సీఐ సత్యనారాయణగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్టీ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం రాత్రి ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వెల్‌కం పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే తరాలకు ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈ మాధవరావు, నాగిరెడ్డి పేట్ ప్రిన్సిపాల్ అమర్ సింగ్,వైస్ ప్రిన్సిపాల్ పోశెట్టి ఉన్నారు.

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా నవీన్‌చారి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా నవీన్‌చారి ఎన్నికైనట్లు రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు రాజమౌళి శుక్రవారం తెలిపారు. పట్టణంలోని పోచమ్మ ఆలయంలో నిర్వహించిన స మావేశంలో స్వర్ణకార సంఘం అధ్యక్ష, కా ర్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహించగా నవీన్ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా సందీప్, కోశాధికారిగా శ్రీనివాసాచారి ఎన్నికై నట్లు వారు తెలిపారు.

సంఘాల బలోపేతానికి కృషి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సంఘాలను బలోపేతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సతీశ్ యాదవ్ సూచించారు. శుక్రవారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో సురేందర్ రెడ్డి, ఏపీఎం రాజిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని నాగుల గుడికి వచ్చి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో నాల్చ ర్ రాజు, నాయకులు ఉన్నారు.



సదాశివనగర్‌లో నాగులపుట్ట వద్ద పాలు పోస్తున్న చిన్నారి



కామారెడ్డి పట్టణంలో ఆవుపాల పంపిణీ



తాడ్వాయిలో యువకుల జడకొప్పులాట



రాజంపేటలో పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



గాంధారి భోగేశ్వరాలయంలో పూజలు



నిజాంసాగర్‌లో..

భక్తి శ్రద్ధలతో నాగులపంచమి



ఎల్లారెడ్డిలో పుట్ట వద్ద భక్తుల పూజలు

జిల్లావ్యాప్తంగా నాగులపంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు పాము పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తమ తోబుట్టువులకు ఆవుపాలతో కళ్లు కడిగి వారిని ఆశీర్వదించారు. – సాక్షి నెట్‌వర్క్



జిల్లా కేంద్రంలోని వీక్లీమార్కెట్‌లో పూజలు చేస్తున్న మహిళలు



భిక్కనూరులో నాగేంద్రుని గుడిలో..



నాగిరెడ్డిపేటలోని పోచమ్మ ఆలయం వద్ద..



పెద్దకొడప్‌గల్ గ్రామంలో..



మాచారెడ్డిలో..



మద్నూర్‌లో..



47వ వార్డులో ఆవు పాల పంపిణీ



పిట్లంలో మహిళల పూజలు



నస్రుల్లాబాద్‌లో పూజలు చేస్తున్న మహిళలు



తాడ్వాయిలో..



బాన్సువాడలో..

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



దోమకొండ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శ్రీనివాస తెలిపారు. ఈ మేరకు దోమకొండలో నూతన ఎస్సైకి క్యాలెండర్ అందించి సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు అబ్ర బోయిన రాజేందర్, మాజీ దోమకొండ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, మాజీ ఎంపీటీసి నల్లపు శ్రీనివాస్, శివరాంమందిర్ కమిటీ మాజీ చైర్మన్ అబ్రబొయిన రాజు ఉన్నారు.

పిట్లంలో ఫ్రైడే - డ్రై డే



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ అంగన్‌వాడీ జీపీ, వైద్య సిబ్బంది కలిసి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులున్నారు.

మద్నూర్ పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక



మద్నూర్(జుక్కల్) : పీఆర్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మద్నూర్ మండల పీఆర్‌టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా శివరాం, ఉపాధ్యక్షుడిగా సాయిలు, శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా భీమ్, అసోసియేట్ అధ్యక్షుడిగా పూజారి సురేష్, మహిళల అధ్యక్షురాలిగా ఉమారాణీ, ప్రధాన కార్యదర్శి కంచిన్‌వార్ అనిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



తుంకిపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఆదివాసీలు



బాన్సువాడలో ఎస్టీ బాలికల వసతి గృహంలో..



లింగంపేటలో నాయక్‌పోడ్ కులస్తుల ఆధ్వర్యంలో..

హన్మాజీపేట్‌లో..

ఎల్లారెడ్డి ఎస్టీ హాస్టల్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి, బూర్గుల్, గున్కుల్ గ్రామాల్లో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నాయక్‌పోడ్ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసీ నాయక్‌పోడ్ కులదైవం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆదివాసీ నాయక్ పోడ్ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

బాన్సువాడ : బాన్సువాడ ఎస్టీ బాలికల వసతి గృహంలో శుక్రవారం ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో రమేశ్ రాథోడ్, వసతి గృహ వార్డెన్ విజయభారతి, గ్రూప్ ఆఫ్‌హెల్పింగ్ ఫ్రెండ్స్ వ్యవస్థాపకులు నరేష్ రాథోడ్ ఉన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని మెంగారం, కొర్పోల్ తదితర గ్రామాల్లో శుక్రవారం ఆదివాసీ నాయక్ పోడ్ కులస్తులు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకట్, బాలసాయిలు, దత్తు తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని హన్మాజీపేట్ శుక్రవారం ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం వద్ద ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. సంఘం జిల్లా కార్యదర్శి కొంకి గణేష్ ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ సుభాష్ ఉన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో నాయిక్‌పోడ్ జిల్లా అధ్యక్షులు పెంటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిలు, ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు.

సంక్షిప్తం

మొన్న కొడుకు.. నిన్న తండ్రి..

● రెండునెలల్లోనే మృతిచెందిన తండ్రీకొడుకులు



రాంచందర్ కాళే(ఫైల్)

మద్నూర్(జుక్కల్) : మండలానికి చెందిన డాక్టర్ శక్తిరాజ్ కాళే(39) జూలై 17న క్యాన్సర్ కారణంగా చికిత్స పొందుతూ మృతిచెందగా ఆయన తండ్రి రిటైర్డ్ టీచర్ రాంచందర్ కాళే గురూజీ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడని ఆయన కుటుంబసభ్యులు పేర్కొన్నారు. తక్కువ వ్యవధిలోనే తండ్రీ కొడుకులు మృతిచెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. రాంచందర్ కాళే గురూజీ(98) అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవారని, డాక్టరేట్ పొందారని, అంబేడ్కర్ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారని ఆయన కుటుంబీకులు పేర్కొన్నారు. ఆయనకు ఇద్దరు కొడుకులు కాగా అందులో రెండోకొడుకు శక్తిరాజ్ కాళే ఎల్లారెడ్డిలోని మోడల్ స్కూల్‌లో టీచర్ పనిచేస్తూ క్యాన్సర్‌తో జూలై 17న మృతిచెందాడు.

వృద్ధులకు ఉచిత వైద్యశిబిరం

రాజంపేట : మండలంలోని ఆర్గొండలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు చికిత్స అందించారు. వైద్యులు వెంకటేశ్వర్లు, చైతన్య ఆధ్వర్యంలో చికిత్స చేశారు. కార్యక్రమంలో డీపీఎంవో శ్రీకాంత్, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి తదితరులున్నారు.

కష్టపడి.. కొలువు పట్టి..



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డికి చెందిన మంద్రు సంజయ్ పంచాయత్‌రాజ్ శాఖలో ఏఈఈగా ఉద్యోగం సాధించినట్లు స్థానికులు శుక్రవారం తెలిపారు. ఇటీవల ప్రకటించిన ఫలితాలలో సంజయ్ రాష్ట్ర స్థాయిలో 175వ ర్యాంకు సాధించగా అతడికి పంచాయతీ రాజ్‌లో ఏఈఈగా ఎంపికైనట్లు వారు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, మండల పార్టీ అధ్యక్షులు సాయిబాబా తదితరులున్నారు.

అదనపు గదుల నిర్మాణం కోసం భూమిపూజ



మాచారెడ్డి : మండలంలోని లచ్చాపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పాఠశాల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవి, గ్రామస్తులు ఉన్నారు.

రేషన్ డీలర్ల భర్తీకోసం పరీక్షలు



ఎల్లారెడ్డిలో పరీక్ష తీరును పరిశీలిస్తున్న ఆర్డీవో ప్రభాకర్

బాన్సువాడలో పరిశీలిస్తున్న ఆర్డీవో రమేశ్ రాథోడ్

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రాత పరీక్ష నిర్వహించినట్లు ఆర్డీవో మన్నె ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. రాత పరీక్షను పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించగా పరీక్షకు 54 మంది హాజరైనట్లు ఆర్డీవో తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై మహేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బాన్సువాడ రూరల్‌లో..

బాన్సువాడ/బాన్సువాడ రూరల్ : మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం బాన్సువాడ డివిజన్‌లో వేర్వేరు చోట్ల ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహించారు. 295మంది దరఖాస్తు చేసుకోగా 287మంది హాజరైనట్లు ఆర్డీవో రమేష్ రాథోడ్ తెలిపారు.

రేకులషెడ్డు నిర్మాణం ప్రారంభం



దోమకొండ : మండల కేంద్రంలోని వనదుర్గ పెద్దమ్మ ఆలయ ప్రాంగణం ఎదుట ఆలయ అభివృద్ధిలో భాగంగా దోమకొండ మత్స్యశాఖతో పాటు దాతల సహకారంతో రేకులషెడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పున్న లక్ష్మణ్ తెలిపారు. ఆర్థిక సహకారం అందజేసిన దోమకొండ గ్రామ మత్స్య శాఖ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నాణ్యమైన మందులనే అమ్మాలి



నిజాంసాగర్(జుక్కల్): ఆరుతడితో పాటు వరి పంటపొలాలపై ఆశిస్తున్న చీడపీడల నివారణకు దోహదపడే పురుగు మందులను విక్రయించాలని మండల వ్యవసాయశాఖ అధికారి అమర్ ప్రసాద్ సూచించారు. శుక్రవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ నిర్వాహకుడు వెంకటేశం, పోస్ట్ నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

'ఎక్సైజ్' ఆధ్వర్యంలో వనమహోత్సవం



చీనూర్‌లో ఈతమొక్కలు నాటుతున్న ఎక్సైజ్ సీఐ షాకీర్ హైమద్, ఎల్లారెడ్డి అటవీశాఖ కార్యాలయంలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్‌లో శుక్రవారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎక్సైజ్‌శాఖ సీఐ శాకీర్ హైమద్ స్థానిక రైతులతో కలిసి ఈత మొక్కలను నాటారు. గ్రామానికి చెందిన నారాగౌడ అనే పొలంతోపాటు గ్రామశివారులోని కుంటకట్టపై 150 మొక్కలు నాటినట్లు సీఐ తెలిపారు. ఎక్సైజ్ సిబ్బంది రవీందర్‌రెడ్డి, రజిత, సంజీవ్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, రేంజ్‌ఆఫీసర్ ఓంకార్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో సిబ్బంది పృథ్వీరాజ్, ఏపీవో వినోద్, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

హనుమాన్ ఆలయంలో చాలీసా పారాయణం

నిజాంసాగర్(జుక్కల్) : శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా మండలంలోని బ్రాహ్మణపల్లి అంజనాద్రి హనుమాన్ ఆలయం వద్ద 41 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కర్త పట్లోళ్ల కిశోర్ కుమార్ తెలిపారు. అనంతరం అన్నదానం ఉంటుందన్నారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మండలంలోని కొక్కొండలో గ్రామస్తులు శుక్రవారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, చెరువులు నిండాలని గ్రామస్తులు గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భజనలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు అడ్లూర్ ఎల్లారెడ్డి, కుప్రియాల్, మర్కల్, తిర్మన్‌పల్లి, ధర్మారావ్‌పేట్, అమర్లబండ, లింగంపల్లి, ఉత్తునూర్, వజ్జపల్లి, తిమ్మోజివాడి, తుక్కోజివాడి తదితర గ్రామాల్లో శ్రావణ మాసం సందర్భంగా నిత్య భజన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

శబరిమాత ఆశ్రమంలో పూజలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అంజన్న, రాధాకిషన్ తదితరులున్నారు.

వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శ్రావణమాస పూజలు



భిక్కనూరు : మండలకేంద్రంలోని జంగంపల్లి గ్రామంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రావణమాస పూజలు నిర్వహించారు. స్థానిక హన్‌మాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహికంగా హనుమాన్ చాలీసాను పఠించారు.

నేడు అంజన్నకు చందనోత్సవం

కామారెడ్డి అర్బన్ : స్థానిక ఆర్‌బీ నగర్ శ్రీ ఇష్టకార్య సిద్ధి ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా ఉదయం 8-30 గంటలకు గణపతి పూజ, రుద్రాభిషేకం, చందనోత్సవం, అర్చన, హారతి, తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

అయ్యప్ప ఆలయం కోసం బంగారం వితరణ

సదాశివనగర్ (ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణ కోసం ఇప్పటివరకు అయ్యప్ప సేవా సమితి ఆ ధ్వర్యంలో సుమారు 20 తులాల బంగారం భక్తుల నుంచి సేకరించినట్లు అయ్యప్ప సేవాసమితి ప్రతినిధి దువ్వల రాజు పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారాయణ నుంచి అరతులం బంగారంను విరాళంగా సేకరించామని ఆయన పేర్కొన్నారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.